‘దశాబ్ది’ ఉత్సవాలు ప్రారంభం

సాక్షి నెట్‌వర్క్: చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్ నియోజకవర్గాల్లో శుక్రవారం తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా ఆయా ప్రభుత్వ కార్యాలయాలు, పోలీసు స్టేషన్లు, ఆసుపత్రులు, ఆయా విద్యా సంస్థలు, గ్రామ పంచాయతీల వద్ద అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు. అనంతరం జాతీయగీతాన్ని ఆలపించారు. అమరవీరులకు నివాళి అర్పించారు. స్వీట్లు పంపిణీ చేస్తూ సంబురాలు జరుపుకున్నారు. దశాబ్ది వేడుకలను ఉద్దేశించి స్వరాష్ట్రంలో సాధించిన అభివృద్ధి, ప్రగతిని ప్రజాప్రతినిధులు, అధికారులు వివరించారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. తెలంగాణ ఉద్యమ జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో అదే స్ఫూర్తితో అభివృద్ధి కూడా జరుగుతుందని పేర్కొన్నారు. జై తెలంగాణ నినాదాలతో ఊరూవాడా మార్మోగింది.


తిమ్మాపూర్: క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తదితరులు


హుజూరాబాద్ పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద నివాళి అర్పిస్తున్న మున్సిపల్ పాలకవర్గ సభ్యులు


జమ్మికుంట: జెండా ఎగురవేస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు


ఇల్లందకుంట: జాతీయ జెండాకు అభివాదం చేస్తున్న ఎంపీపీ


మానకొండూర్‌రూరల్: జాతీయ గీతం ఆలపిస్తున్న అధికారులు


హుజూరాబాద్‌రూరల్: తుమ్మనపల్లిలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న సింగిల్‌విండో చైర్మన్ కౌరు సుగుణాకర్‌రెడ్డి


చొప్పదండి: జెండా ఎగురవేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ


చిగురుమామిడిలో తహసీల్దార్ ముబీన్అహ్మద్


గన్నేరువరం మండల పరిషత్‌లో ఎంపీపీ మల్లారెడ్డి


తిమ్మాపూర్: విద్యుత్ కాంతుల్లో ఎల్‌ఎండీ పోలీస్ స్టేషన్

క్లుప్తంగా

భారీ సంఖ్యలో తరలిరావాలి


పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

శంకరపట్నం: కరీంనగర్‌లో 5న నిర్వహించే హలో మాదిగ చలో కరీంనగర్ పోస్టర్‌ను శుక్రవారం ఎమ్మార్పీఎస్ మండల కేంద్రంలో నాయకులు ఆవిష్కరంచారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ వ్యవస్థపాకుడు మందకృష్ణ మాదిగ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొంటారని, మాదిగలు, మాదగి ఉపకులాలు అందరు భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ ఆంజనేయులు, శ్రీనివాస్, స్వామి, మహేందర్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహానికి వినతి


విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న పశుమిత్రలు

శంకరపట్నం: కేశవపట్నంలో శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పశుమిత్రలు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం వేతన నిర్ణయం తీసుకోవాలని, ఇప్పటి వరకు వేతనాలు లేకుండా పని చేస్తున్నామన్నారు. వేతనాలు ప్రకటించాలని వినూత్న రీతిలో అనూష, వెన్నల వినతిపత్రం అందజేశారు.

పండ్లు పంపిణీ

తిమ్మాపూర్: మండలంలోని పలు గ్రామాల్లో ఆత్మ కమిటీ చైర్మన్ అశోక్‌రెడ్డి శుక్రవారం పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి మాట్లాడుతూ.. జన్మదిన పురస్కరించుకుని ఏటా వృద్ధులకు, వికలాంగులకు పండ్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

బీఆర్ఎస్ వార్డు కమిటీలు


చైర్మన్‌ను సన్మానిస్తున్న నాయకులు

జమ్మికుంట: మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో కౌన్సిలర్ల అధ్యక్షతన వార్డు కమిటీలను శుక్రవారం ఎన్నుకున్నారు. 27వ వార్డు అధ్యక్షుడిగా గాజింగీ వీరాస్వామి, 26వ వార్డు అధ్యక్షుడిగా గొట్టుముక్ల నర్సింగరావు, 12వవార్డు అధ్యక్షుడిగా నాగపూరి శ్రీనివాస్‌గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ దేశిని స్వప్నకోటి, కౌన్సిలర్లు గాజుల భాస్కర్, దిడ్డి రాము, నాయకులు మొలుగూరి డిలీప్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతు దినోత్సవం ఏర్పాట్లు పరిశీలన


సూచనలు ఇస్తున్న ఆర్డీవో హరిసింగ్


మాట్లాడుతున్న మురళీకృష్ణారెడ్డి


మాట్లాడుతున్న ఎంపీపీ పావని

జమ్మికుంట: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మున్సిపల్ పరిధిలోని అబాది జమ్మికుంట రైతు వేదికను ఆర్డీవో హరిసింగ్ శుక్రవారం పరిశీలించారు. రైతు దినోత్సవాన్ని శనివారం జాతీయ గీతాలాపనతో ప్రారంభించాలన్నారు. రైతు వేదికను సుందరంగా అలంకరించి వ్యవసాయ రంగంలో సాధించిన విజయాలు, రైతుబంధు, రైతుబీమా, నిరంతర విద్యుత్ తదితర వాటిపై అవగాహన కలిగించే పోస్టర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతుబంధు సమితి నాయకులు, పీఏసీఎస్ చైర్మన్లు, వ్యవసాయ, హరితహారం అధికారులతో రైతులకు ఆహ్వానం పలుకాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజేశ్వరీ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఏడీ సునీత, ఏవో గోవర్దన్‌రెడ్డి, ఏఈవో రాకేశ్, ఆర్ఐ తిరుపతి, కౌన్సిలర్ దయ్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రామడుగు: రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో భాగంగా శనివారం రైతు దినోత్సవం విజయవంతం చేయాలని కొక్కెరకుంట సింగిల్‌విండో చైర్మన్ ఒంటెల మురళీ కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని రుద్రారం, వెలిచాల, వెదిర, రామడుగు, దేశరాజ్‌పల్లి, గోపాల్‌రావుపేట రైతువేదికల్లో రైతు దినోత్సవం సన్నాహక సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా చేపట్టాల్సిన అంశాలపై అధికారులు, ప్రజాప్రతినిధులు చర్చించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి ప్రియదర్శిని, ఎంపీవో రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇల్లందకుంట: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో ప్రజలను భాగస్వామ్యం చేయాలని ఎంపీపీ సరిగొమ్ముల పావని వెంకటేశ్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన జూన్ 22వ తేదీ వరకు నిర్వహించే తెలంగాణ దశాబ్ది ఉత్సవాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ఉత్సవాల్లో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనేలా చూడాలని కోరారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మాధవి, ఇన్‌చార్జి ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఏవో రజిత, ఏపీఎం రమాదేవి, ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు మోటపోతుల ఐలయ్య, ఎంపీటీసీలు ఎక్కటి సంజీవరెడ్డి, తెడ్ల ఓదెలు, ఆర్ఐ రవి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

చొప్పదండి: పట్టణంలోని రెడ్డి సంక్షేమ సంఘంలో శుక్రవారం 6న నిర్వహించే రెడ్ల ఆత్మీయ సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరించారు. ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని రెడ్డి ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు వంచ సుదర్శన్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేకులపల్లి రవీందర్‌రెడ్డి కోరారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షుడు గుర్రం రవీందర్ రెడ్డి, గుర్రం మల్లారెడ్డి, ఉస్కె రాజశేఖర్ రెడ్డి, అన్నాడి సుధాకర్ రెడ్డి, బండ గోపాల్ రెడ్డి, గోగూరి బాపురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చీరలు పంపిణీ



హుజూరాబాద్: పట్టణానికి చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని గణేశ్‌నగర్‌లో పేద వృద్ధ మహిళలకు ట్రస్టు నిర్వాహకుడు గంగిశెట్టి జగదీశ్వర్ చీరలు పంపిణీ చేశారు. ఐదేళ్లుగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు చీరలు పంపిణీతో పాటు వృద్ధాశ్రమం, అనాథాశ్రమంలోని వస్త్రాలు, బ్లాంకెట్స్ అందిస్తున్నామని తెలిపారు. పదిహేనేళ్ల నుంచి సొంత డబ్బులతో వివిధ రకాల సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ప్రభుత్వం ట్రస్టుకు నిధులు అందిస్తే పేదల అత్యవసరాలకు పూర్తిస్థాయిలో వినియోగిస్తామని చెప్పారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ యాదగిరి నాయక్, హెచ్ఎం భారత ప్రభాకర్, రిటైర్డ్ టీచర్ కోయల్ కార్ దుర్గాజి, కవిత, ఎస్ఎంసీ చైర్మన్ సత్యం తదితరులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన బండి సంజయ్

చిగురుమామిడి: మండలంలోని ముదిమానిక్యం గ్రామానికి చెందిన బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పోలోజు సంతోష్‌కుమార్ సోదరుడు సాయికృష్ణకు ఇటీవల వివాహమైంది. కరంనగర్ ఎంపీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ నూతన దంపతులను ఆశీర్వదించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాంగోపాల్‌రెడ్డిలతో పార్టీ విషయాలపై చర్చించారు. వెంట నాయకులు శ్రీరాంచక్రవర్తి, మురళికృష్ణ, మధుకర్, అజయ్ వర్మ, శ్రీను, సృజన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, తిరుపతి, రాకేశ్, శేఖర్, రాజు, రమేశ్ పలువురు ఉన్నారు.

వైభవంగా నరసింహస్వామి కల్యాణం



శంకరపట్నం: మండలంలోని కొత్తగట్టు గ్రామం మత్స్యగిరింద్రస్వామి గుట్టపై నరసింహస్వామి కల్యాణం శుక్రవారం వేద పండితులు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లారావు, డైరెక్టర్లు, ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల క్షీరాభిషేకం

సాక్షి నెట్‌వర్క్: చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్ నియోజకవర్గాల్లో శుక్రవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. సోనియాగాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. అమరవీరుల త్యాగాల ఫలితం నాలుగు కోట్ల ప్రజల చిరకాల స్వప్నం నెరవేర్చిన తల్లి సోనియాగాంధీ అని, ప్రత్యేక తెలంగాణ రాష్టాన్ని ప్రసాదించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గన్నేరువరం మండలకేంద్రంలో ఇందిరా గాంధీ విగ్రహానికి నివాళి అర్పించారు.


రామడుగు: వెదిరలో నాయకుల క్షీరాభిషేకం


చొప్పదండిలో..


హుజూరాబాద్‌లో..


గన్నేరువరంలో..


శంకరపట్నం: కేశవపట్నంలో..


జమ్మికుంటలో..


ఇల్లందకుంట: క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

మహాసభను విజయవంతం చేయండి


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న అనిల్ మాదిగ

రామడుగు: జిల్లా కేంద్రంలో 5న నిర్వహించే ఉమ్మడి కరీంనగర్ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత సాధన మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ బెజ్జంకి అనిల్‌మాదిగ, ఎంఎస్పీ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి ఇంజం వెంకటస్వామి పిలుపునిచ్చారు. మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామంలో శుక్రవారం మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు చిలుముల రాజయ్య, కొత్తూరి రాజన్న, అనిల్, లంక లక్ష్మణ్ పలువురు పాల్గొన్నారు.

సన్మానం



హుజురాబాద్‌రూరల్: మండలంలోని జూపాక గ్రామంలో బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్‌గా విధులు నిర్వహిస్తున్న కేతిరి ప్రదీప్ కుమార్‌రెడ్డి కుమారుడు నర్సింహారెడ్డి శాస్త్రవేత్తగా ఎంపికవ్వడాన్ని హర్షిస్తూ శుక్రవారం పట్టణంలోని తపాలా కార్యాలయంలో ఉద్యోగులు నరసింహారెడ్డిని ఘనంగా సన్మానించారు. భారత రక్షణ శాఖలో అత్యంత ప్రతిష్టాత్మక శాస్త్రవేత్తగా ఎంపికవ్వడం తెలంగాణకే గర్వకారణమని పోస్టల్ ఉద్యోగులు కొనియాడారు. కార్యక్రమంలో పోస్టల్ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు యు. మహేందర్, పోస్టుమాస్టర్ ఈ. సమ్మయ్య, పి. అమర్నాథ్ రెడ్డి, ఏం. తిరుమలేశ, ఎస్. రాజు, ఎం. రవి, కె. సందీప్, ఎం. సంపతి, జె. శ్రీనివాస్, ఎం. స్వామి తదితరులు పాల్గొన్నారు.